బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

ముథోల్, ఏప్రిల్ 22 : బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు గెలుపునకు కార్యకర్తలు విశేషంగా కృషి చేయాలని ముథోల్ తాలూకా సమన్వయ సమితి సభ్యుడు లోలం శ్యాంసుందర్ అన్నారు. సోమవారం ముథోల్‌లో బీఆర్ఎస్ నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలకు అండగా పార్టీ, తాము ఎల్ల వేళలా ఉంటామని పేర్కొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని తెలిపారు. అబద్ధాలు చెప్పి అధికారంలోకి రావడం గొప్పకాదని, బీఆర్ఎస్ హయాంలో అనేక పథకాలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు చేయకపోవడంతో రైతులు నానా తంటాలు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. తక్షణమే ధాన్యం కొనుగోలు చేసి బోనస్ ఇవ్వాలని డిమండ్ చేశారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు సాధ్యమేనని వెల్లడించారు. పార్టీ వదిలిపెట్టిన వారి గురించి ఆలోచించకుండా పటిష్టంగా కృషి చేయాలని కార్యకర్తలకు సూచించారు. మండలంలో ప్రతి గ్రామంలో ప్రచారం నిర్వహిస్తామని తెలిపారు. సమావేశంలో ఎంపీటీసీ గంగాధర్, నాయకులు రాజేశ్వర్, విఠల్, ఫయిమ్, శంకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మండల సర్వసభ్య సమావేశం వాయిదా

భైంసాటౌన్, ఏప్రిల్ 22 : మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రజాక్ అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి కోరం సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా పడింది. సమావేశానికి ఐదుగురు సభ్యులు హాజరుకావాల్సి ఉండగా అధ్యక్షుడితో పాటు మరో ఒక సభ్యుడు మాత్రమే హాజరయ్యాడు. దీంతో సమావేశాన్ని వాయిదా వేస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ రెడ్డి, ఎంపీపీ ప్రకటించారు.
ముథోల్, ఏప్రిల్, 22 : ముథోల్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశానికి సభ్యులు హాజరుకాకపోవడంతో వాయిదా వేసినట్లు ఎంపీడీవో రాములు నాయక్ తెలిపారు. త్వరలోనే సమావేశ తేదీని ప్రకటిస్తామని పేర్కొన్నారు.

నేడు ఉపాధ్యాయుల తల్లిదండ్రుల సమావేశం

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22 : నిర్మల్ జిల్లాలోని అన్ని యాజమాన్యాల ప్రభుత్వ పాఠశాలల్లో మంగళవారం తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించాలని జిల్లా విద్యాధికారి డాక్టర్ రవీందర్ రెడ్డి తెలిపారు. ప్రతి నెల మూడో శనివారం సమావేశం నిర్వహించాల్సి ఉండగా మంగళవారం పాఠశాలలకు చివరి పని దినం కావడంతో నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశానికి విద్యార్థుల తల్లిదండ్రులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

నీటి కొరత లేకుండా చూడాలి

భైంసా, ఏప్రిల్ 22 : భైంసా పట్టణంలో నీటి కొరత లేకుండా చూడాలని మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ అన్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యం వల్ల పట్టణంలో కుళాయి నీరు సరిగ్గా అందించడం లేదన్నారు. మొత్తం పట్టణంలో 70 వేల మంది ఉన్నారని, నీటి అవసరం ఎక్కువ ఉన్నందున అధికారులు నిర్లక్ష్య వైఖరిని అవలంబించకుండా నీరు అందించాలన్నారు. ఇప్పటికి 15 రోజుల నుంచి సక్రమంగా నీరు రావడం లేదన్నారు. ముందరి మాదిరిగా రెండు పూటలా నల్లా నీటిని అందించాలన్నారు. మిషన్ భగీరథ అధికారుల నిర్లక్ష్యంతో రోడ్లు, డ్రైనేజీలు దెబ్బతిన్నాయని, ఇంట్లోకి కనెక్షన్ ఇవ్వకుండా బయటపెట్టి వెళ్లిపోతున్నారన్నారు.

జొన్నల కొనుగోలు కేంద్రం ప్రారంభం

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని ఏఎంసీ యార్డులో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పీఏసీఎస్ సీఈవో ధరమ్‌సింగ్ ప్రారంభించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధికారులు తుమ్మల సునీల్, లక్ష్మణ్, సురేశ్, తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★సాయిచంద్ర మోటార్స్ హీరో షోరూం నిర్మల్‌లో పనిచేయుటకు సేల్స్& సర్వీస్ సూపర్‌వైజర్స్ కావలెను. కనీసం 1 సం॥అనుభవం కలిగి సిస్టమ్ నాలెడ్జ్ ఉండాలి. సంప్ర॥ సెల్: 6309840030, 6281639325
NTZ-324854

స్టడీ సర్టిఫికేట్స్ పోయినవి

ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండల కేంద్రానికి చెందిన తడక శ్వేత తండ్రి పేరు తడక భోజన్న శ్వేత అనే యువతి ఇంటి నుండి స్థానిక బోథ్ బస్టాండ్‌కు వచ్చే క్రమంలో ఇంటర్ స్టడీ సర్టిఫికేట్ మరియు బోనఫైడ్ ఎక్కడో మిస్ అయ్యాయి. యువతి యొక్క స్టడీ సర్టిఫికేట్ ఎవరికైన దొరికినచో ఈ యొక్క నంబర్‌ని సంప్రదించాలి. లేదా స్థానిక పోలీసులకు అప్పగించాలి.

సెల్ : 9494447044

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

● ఆదమరిస్తే.. అంతే సంగతి

నార్నూర్ ప్రధాన రహదారిపై పక్కన ఏర్పడిన గుంత

నార్నూర్ నుంచి గాదిగూడకు వెళ్లే ప్రధాన రహదారి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రధాన రహదారిపై నిత్యం వందల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగుతుంటాయి. రోడ్డు పక్కన గుంతలు ఏర్పడడంతో వాహనచోదకులతో పాటు ప్రయాణికులు ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి వస్తుందోనని ఆందోళనకు గురవుతున్నారు. రాత్రి వేళ ప్రయాణం చేయాలంటే భయాందోళన చెందుతున్నారు. ఆదమరిస్తే.. ప్రమాదం తప్పదని వాపోతున్నారు. ఇప్పటికైనా ఆర్‌అండ్‌బీ అధికారులు స్పందించి రోడ్డు పక్కనే ఏర్పడిన గుంతను పూడ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.
-నార్నూర్, ఏప్రిల్ 22

● ఇనుప కడ్డీలను తొలగించండి

కుంటాలలోని 11వ వార్డులో గల ఓ వీధిలో గతంలో కల్వర్టు నిర్మించారు. కాలక్రమేణా అది వర్షానికి, వరదలకు సిమెంట్, కాంక్రీటు కొట్టుకుపోవడంతో కల్వర్టు నిర్మాణంలో వాడిన ఇనుప కడ్డీలు బయటకు వచ్చాయి. దీంతో ఆ చువ్వలు ప్రమాదకరంగా మారాయి. పాఠశాలలకు వెళ్లే మార్గం కావడంతో విద్యార్థుల రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. ఇప్పటికైనా అధికారులు వీటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు. -కుంటాల, ఏప్రిల్ 22

సీసీ రోడ్డు పక్కన ప్రమాదకరంగా ఇనుప కడ్డీలు

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన

జైనథ్(బేల), ఏప్రిల్ 22: మసాలా(కే) గ్రామ పంచాయతీ పరిధిలోని బోరిగావ్‌లో నూతనంగా నిర్మించిన హనుమాన్ ఆలయంలో సోమవారం భక్తి శ్రద్ధలతో విగ్రహ ప్రతష్ఠాపన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీమంత్రి జోగు రామన్న హాజరై ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రౌత్ మనోహర్, బీఆర్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నారాయణ, ఎంపీపీ గంభీర్ రాక్రే, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు జక్కుల మధుకర్, కోఆప్షన్ సభ్యుడు తన్వీర్ ఖాన్, ఎంపీటీసీ అరుణ్, ప్రతాప్ పాల్గొన్నారు.

బెల్ట్ దుకాణాలు తొలగించాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22 : రాష్ట్రంలో బెల్ట్ దుకాణాలు తొలగించాలని డిమాండ్ చేస్తూ ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మహిళా సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్ట్ షాపులను తొలగిస్తామని హామీ ఇచ్చిందని ఇప్పుడు మాట్లాడలేదని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగామణి, లక్ష్మి, కవిత, విజయలక్ష్మి, సునీత, మంజుల, రాధ పాల్గొన్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

దస్తురాబాద్,ఏప్రిల్ 22 : చెన్నూర్ గ్రామంలోని శ్రీ హనుమాన్ ఆలయంలో సోమవారం నిర్వహించిన ధ్వజస్తంభం పున:ప్రతిష్ఠాపన కార్యక్రమంలో బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు మండలంలోని రాంపూర్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో పూజలు చేసి భిక్ష కార్యక్రమంలో పాల్గొన్నారు. చెన్నూర్‌లో ఆలయ కమిటీ సభ్యులు, నాయకులు జాన్సన్ నాయక్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ముడికే ఐలయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి అర్గుల రాజనర్సయ్య, గ్రామ అధ్యక్షుడు ఎండపెల్లి గంగన్న, విజయ్ కుమార్, ఆలయ అర్చకులు ఒద్దిపర్తి వంశీ కృష్ణ చార్యులు, నాయకులు రామేశ్ రావు, బొమ్మెన గోపి, సుధాకర్, దుర్గయ్య, దుర్గం శంకర్, బత్తుల రాజన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

కుభీర్, ఏప్రిల్ 22: కుభీర్‌లో బొప్ప మిథున్, పార్డి(కే)లో బందెల అజయ్ వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ముథోల్ తాలూకా మున్నూరు కాపు సంఘం అధ్యక్షుడు రోళ్ల రమేశ్ పరామర్శించారు. మెంచు రాములు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట కుల సంఘం సభ్యులు ఉన్నారు.

తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలి

మామాడిగూడ(ఏ)లో మహిళలతో మాట్లాడుతున్న డీఆర్డీవో సాయన్న

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 22 : ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవో సాయన్న అధికారులకు సూచించారు. సోమవారం కేస్లాపూర్, హర్కాపూర్‌ఆంధ్‌గూడ, హర్కాపూర్‌తండా, కొలాంగూడ, మామిడిగూడ గ్రామాల్లో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. తాగునీటి సమస్యలు పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి నీటి సమస్యలు తెలుసుకున్నారు. మామిడిగూడ(ఏ)లో రెండు రోజుల నుంచి ఏర్పడిన విద్యుత్ అంతరాయం కారణంగా నీటి కొరత ఏర్పడిందని గ్రామస్తులు తెలిపారు. గ్రామానికి వెంటనే విద్యుత్ సరఫరా చేసి తాగునీరు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రజలకు నీరు అందించాలన్నారు. ఆయన వెంట ఎంపీడీవో భాస్కర్, ఏపీవో శ్రీనివాస్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ భానుకుమార్ ఉన్నారు.

ఉద్యోగ విరమణ సహజం

గుడిహత్నూర్, ఏప్రిల్ 22 : ఉద్యోగులకు పదవీ విరమణ సహజమే అని జిల్లా విద్యాధికారి ప్రణీత అన్నారు. గుడిహత్నూర్ మండలం మన్నూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన మన్నూర్ బాలల మధుర గేయాల పుస్తకాల ఆవిష్కరణ, పదవీ విరమణ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. మన్నూర్ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయురాలు అరుణ బట్టువార్ ఐదు భాషల్లో (తెలుగు, ఆంగ్లం, మరాఠీ, గోండి, హిందీ) పిల్లల గేయాలను రచించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ పిల్లలను రచనల పట్ల ప్రోత్సహిస్తూ పాటలు రాయడం అభినందనీయమన్నారు. అంతకుముందు పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయుడు రమేశ్ దంపతులు, మధుర గేయాల సంపాదకురాలు అరుణ బట్టువార్‌లను జిల్లా విద్యాధికారి ప్రణీత శాలువాలతో సన్మానించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బృందం సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో నారాయణ, హెచ్ఎంలు సంతోష్, ఉదయ్‌రావ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మన్నూర్‌లో బాలల మధుర గేయాల పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డీఈవో

అక్రమ మద్యం స్వాధీనం

మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు

పెంబి, ఏప్రిల్ 22: పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజురా గ్రామంలో ఎస్ఐ శంకర్ ఆదివారం రాత్రి గుడుంబా స్థావరాలు, బెల్ట్ దుకాణాలపై తనిఖీలు చేశారు. అదే గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తుల నుంచి అక్రమంగా విక్రయిస్తున్న 12 లీటర్ల గుడుంబా, మద్యం సీసాలను స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేశారు. ఆయన వెంట పోలీసు సిబ్బంది ఉన్నారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ



ముత్నూర్‌లో అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సభ్యులు

గుడిహత్నూర్, ఏప్రిల్ 22 : ముత్నూర్ గ్రామంలో బంతేజీ సరిపుత్ర ఆధ్వర్యంలో సోమవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సభ్యులు సత్యవాన్ చిక్టే, జాబాడే, లహూదాస్ ససానే, మాజీ సర్పంచ్ గడ్డం విజయ్, సిద్ధార్థ్, రఘునాథ్, విఠల్ వాగ్మారే, తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఉపాధి హామీ పనులు

కన్గుట్టలో మట్టి కట్టల పనులు చేస్తున్న కూలీలు

బోథ్, ఏప్రిల్ 22 : మండలంలోని 33 గ్రామ పంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పథకం పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. సోమవారం 6,538 మంది కూలీలు పనులకు వెళ్లినట్లు ఏపీవో జగ్దేరావ్ తెలిపారు. ఆయా గ్రామాల్లో మట్టి, రాళ్ల కట్టలు, సమతుల కందకాలు, నిరవధిక కందకాల పనులు చేస్తున్నారు. ఎండవేడిని దృష్ట్యా తెల్లవారు జామున పలుగు పార పట్టుకొని పనులకు వెళ్తున్నారు. గ్రామాల్లో కూలీల సంఖ్య పెంచేందుకు అధికారులు గ్రామ సభల ద్వారా చైతన్య పరుస్తున్నారు.

ఎరువుల దుకాణం తనిఖీ

రికార్డులు పరిశీస్తున్న ఏవో వసంత్‌రావ్

సోన్, ఏప్రిల్ 22: నిర్మల్ మండలం వెంగ్వాపేట్ గ్రామంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని ఏవో వసంత్‌రావ్ తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి స్టాక్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం తల్వేద గ్రామంలోని రైతులు సాగు చేస్తున్న వరి పంటను సందర్శించారు. రైతులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఆయన వెంట రైతులు ఉన్నారు.

బాల్యవివాహాలపై అవగాహన

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 22 : మామడలోని మండల పరిషత్ కార్యాలయంలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అంగన్‌వాడీ టీచర్లకు బాల్య వివాహ చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శ్యామల మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించడం నేరమని, వాటి వల్ల కలిగే అనర్థాలను తల్లిదండ్రులకు వివరించాలని అన్నారు. కార్యక్రమంలో శైలజ, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఘనంగా లెనిన్ జయంతి

నివాళులర్పిస్తున్న నాయకులు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 22 : జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవనంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో సోమవారం కామ్రేడ్ లెనిన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం నాయకులు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు రాజన్న, లక్ష్మి, లక్ష్మణ్, శ్యాంరావ్, రాజు, రేణుక పాల్గొన్నారు.

సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో

కమ్యూనిస్టు నేత విప్లవ నాయకుడు లెనిన్ జయంతి వేడుకలను సోమవారం సీఐటీయూ, సీపీఎం ఆధ్వర్యంలో సంఘ భవనంలో నిర్వహించారు. సంఘం నాయకులు లెనిన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు తన్‌కుమార్, పోశెట్టి, రజిత, సత్యనారాయణ, నవీన్, సత్యం, మాజీద్, సాయిరెడ్డి. నర్సయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయురాలి ఉదారత

దస్తురాబాద్, ఏప్రిల్ 22 : మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హిందీ పండిట్‌రాలు విజయలక్ష్మి తన ఉదారతను చాటుకున్నారు. సోమవారం పాఠశాల అభివృద్ధి, సామగ్రి కోసం తమ వంతు సహాయంగా రూ.10 వేల చెక్కును పాఠశాల హెచ్ఎం గంగాధర్‌కు అందజేశారు.పాఠశాల విద్యార్థుల తరపున ఆమెకు హెచ్ఎం కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు , పీఈటీ నవీన్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ధైర్యాన్ని ఇవ్వాలి

ఎదులాపురం, ఏప్రిల్ 22 : త్వరలోనే ఇంటర్ ఫలితాలు వెల్లవడనున్నాయని కొంతమంది విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర్ణులు కాకపోవడంతో నిరాశ చెంది ఆత్మహత్య లాంటి ప్రయత్నాలు చేసుకోవద్దని ఎన్‌సీడీ అధికారి డాక్టర్ మెట్‌పెల్లి వార్ శ్రీధర్ ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులకు తల్లిదండ్రులు ధైర్యాన్ని ఇవ్వాలన్నారు. ఎవరైన ఇంటర్ విద్యార్థులకు సలహాలు సూచనల కోసం టోల్ ఫ్రీ నంబర్14416కు ఫోన్ చేయాలన్నారు.

సేవలకు దక్కిన పురస్కారం

కుభీర్: ప్రశంసాపత్రం అందుకుంటున్న పూజారి లక్ష్మణ్

కుభీర్, ఏప్రిల్ 22 : హార్ట్ అటాక్ వచ్చి 108కు ఫోన్ చేయగానే సకాలంలో స్పందించి సీపీఆర్ చేసి ఒకరికి నిండు ప్రాణాలను కాపాడడంతో పాటు డబ్బులు పోగు చేసి రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందించిన 108 ఈఎంటీ పూజారి లక్ష్మణ్‌కు హైదరాబాద్‌లోని జీవీకే ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ సంస్థ సోమవారం రాష్ట్ర స్థాయి అవార్డును అందజేసింది. చాత గ్రామానికి చెందిన లక్ష్మణ్ కొంత కాలంగా 108లో పని చేస్తూ అందరి మన్ననలు పొందారు. గుర్తించిన సంస్థ ఆయనకు ఈ అవార్డును అందించింది. సంస్థ రాష్ట్ర డైరెక్టర్ వెంకటేశం, స్టేట్ ఇన్‌చార్జి హెడ్ ఖలీద్ చేతుల మీదుగా అవార్డు, ప్రశంసాపత్రం అందజేశారు.
ఉట్నూర్, ఏప్రిల్ 22 : ఉట్నూర్ డివిజన్‌లో ఉత్తమ సేవలందించిన 108 సిబ్బంది ఈఎన్‌టీ శంకర్, పైలెట్ సచిన్, కోఆర్డినేటర్ తిరుపతికి సోమవారం హైదరాబాద్‌లో ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో ప్రశంసాపత్రాలు అందజేశారు. అధికారులు మాట్లాడుతూ 108 అంటేనే ప్రాణాలు కాపాడే వ్యవస్థ అన్నారు. అందులో ఉత్తమ సేవలు అందిస్తున్న సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందిస్తున్నామన్నారు.

ఉట్నూర్: ప్రశంసాపత్రం అందుకుంటున్న ఉద్యోగులు

ఓటు హక్కుపై అవగాహన

అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ సిబ్బంది

ఇచ్చోడ, ఏప్రిల్ 22 : కలెక్టర్ రాజర్షి షా, జిల్లా క్రీడా అధికారి వెంకటేశ్వర్లు, తహసీల్దార్ తుకారాం ఆదేశాల మేరకు సోమవారం మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో స్వీప్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐ హుస్సేన్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది నూరిసింగ్, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు

కుంటాల, ఏప్రిల్, 22 : మండలంలో మొత్తం 29 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా వీటిలో మౌలిక సదుపాయాలు కల్పనకు రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. పాఠశాలల్లో వాటర్ ప్యూరిఫైయర్, టాయిలెట్ల మరమ్మతులు, విద్యుదీకరణ, మైనర్ రిపేర్లు లాంటి పనులు చేయాల్సి ఉంటుంది. రూ. 77.20 లక్షల నిధులతో మండల వ్యాప్తంగా 21 ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పనులను గుర్తించి ప్రారంభించినట్లు ఎంపీడీవో అబ్దుల్ రహీం అన్నారు. సోమవారం ఓలాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న పనులను పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్‌తో కలిసి పరిశీలించారు. ఆయన వెంట పాఠశాల హెచ్ఎం దుబ్బ లక్ష్మణ్, పంచాయతీ సెక్రటరీ యోగేశ్ ఉన్నారు.

ఓలా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏపీసీసీ పనులను పరిశీలిస్తున్న అధికారులు

లోతోర్యతండాలో నర్సరీని పరిశీలిస్తున్న డీఎల్పీవో

నీటి ఎద్దడిని నివారించాలి

పెంబి, ఏప్రిల్ 22: గ్రామాల్లో నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని డీఎల్పీవో రమేశ్ సిబ్బందికి సూచించారు. సోమవారం మండలంలోని తాటిగూ డ, లోతోర్యతండా గ్రామాలో ఆయన పర్యటిం చారు. నర్సరీ, శ్మశనవాటిక, పల్లె ప్రకృతి వనం, గ్రామ పంచాయతీ రికార్డులు, అమ్మ ఆదర్శ పాఠశాల పని తీరును పరిశీలించారు. తాగునీటి ఎద్దడిపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీటి ఎద్దడి ఉన్న గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వంద శాతం ఇంటి పన్నులు వసులు చేయాలని, నర్సరీల్లో మొక్కలను సంరక్షిం చాలని సూచించారు. ఆయన వెంట ఎంపీవో చిక్యాల రత్నాకర్ రావు, పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే...



దస్తురాబాద్ : ప్రధానోపాధ్యాయుడు లోక భూపతి రెడ్డి దంపతులను సన్మానిస్తున్న పీఆర్టీయూ శాఖ,ఉపాధ్యాయులు

దస్తురాబాద్, ఏప్రిల్ 22 : విద్యార్థుల భవిష్యత్‌ను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే అని కాంప్లేక్స్ హెచ్ఎం టీ గంగాధర్, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు నరేందర్ బాబు అన్నారు. సోమవారం మున్యాల గ్రామంలోని మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ప్రధానోపాధ్యాయుడు లోక భూపతి రెడ్డి ముందస్తు ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. లోక భూపతి రెడ్డి దంపతులను పీఆర్టీయూ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, స్నేహితులు, విద్యార్థులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయుడు కేవీ లక్ష్మీనర్సయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కోట వేణు, కిషన్, మండలాధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధానోపాధ్యాయుడు వామన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.